# ఒకటవ కొరింథీ పత్రికలో ఉన్న ముఖ్యమైన ఆలోచనా చర్య

# (The Major Thought Movement in 1st Corinthians)

## ఉపోద్ఘాతం

క్రొత్త నిబంధన పత్రికను చదవడానికి ఉన్న మన వ్యక్తిగత సిద్ధపాటు మన అధ్యయనం కొరకు గొప్ప సవాలైయుంటుంది. పౌలు పత్రికలను చదవడానికి అసలైన గ్రహీతలు పూర్తిగా సిద్ధపడ్డారు. మన చారిత్రాత్మక విశ్లేషణలో వారి పరిస్థితిని గూర్చి మనం ఏం నేర్చుకున్నామో దానిలో వారు తమ అనుదిన జీవితాలను జీవించారు. పౌలు తన పత్రికలలో వారు గుర్తించాలని అతడు చెప్పిన సంగతుల సారాంశాన్ని గూర్చి వారికి పద్దెనిమిది నెలల పాటు బోధించాడు. వారు చేయవలసినదంతయు ఏమిటంటే అతని శైలిని వెంబడించుటయు మరియు ప్రతి ఆలోచన (పేరాగ్రాఫ్) ను గూర్చి సరియైన ప్రశ్నలు అడగటమైయున్నది.

మనం అడగదలచుకున్న ప్రశ్న ఏమిటంటే: గ్రంథకర్త ఇక్కడ ఏం చెప్తున్నాడు? అది ఈ పత్రికలో ఎలా పనిచేస్తుంది? ఇది సాహిత్యపరమైన విశ్లేషణలో చాలా ప్రాముఖ్యమైన ప్రశ్న. ఒక ప్రతికను మనం చదువుతుండగా మనం ఆలోచన వెంబడి ఆలోచనలోకి వెళ్తాం. కొరింథీయులు సిద్ధపడియున్నారు గనుక పౌలు భావమేమిటో నిర్ణయించుకోవడంలో వారు స్వల్ప సమస్యను కలిగియుంటారు. వారు చారిత్రాత్మకంగా సిద్ధపడ్డారు. వారు మనుష్యుల కొలతలను బట్టి జ్ఞానులైన ప్రజలు కారు, కాని వారు అర్థం చేసుకోలేనిది ఏదీ తాను వ్రాయలేదని పౌలు చెప్పాడు (1 కొరింథీ. 1:26; 2 కొరింథీ. 1:13). వారు అతని సాహిత్యాన్ని చదవటానికి సిద్ధపడ్డారు.

పౌలు వారిని కలవరపెట్టడానికి వ్రాయలేదు; ప్రతిఫలంగా, సహాయం కోసం వారు ఒక మేధావి కొరకు వెదకాల్సిన అవసరం రాలేదు. అతని పత్రికల భావాన్ని అర్థం చేసుకోవటానికి వారు వ్యాఖ్యానాన్ని చదవాల్సిన అవసరం రాలేదు. ఒక వేళ వారు ఒక మేధావిని కనుగొన్నా సరే, అతడు లేక ఆమె వారికి సహాయం చేయలేకపోయి యుండేవారు (1 కొరింథీ. 1:20). ఈ పత్రికలు ఆత్మీయ పత్రికలు (1 కొరింథీ. 2:14). పౌలు వ్రాసిన దానంతటిని వారు పూర్తిగా అర్థం చేసుకోవడానికి సిద్ధపడకముందు కొంత మంది కొరింథీ సంఘసభ్యులు పత్రికల సారాంశాన్ని తమ స్వంత జీవితాలకు అన్వయించుకోవాల్సిన అవసరమున్నది. కొరింథీ క్రైస్తవులు తేలికగా చదువు నిమిత్తం పత్రికలను సులువైన వాటిగా చేసిన సంగతులను, అవే పత్రికలను చదవడానికి సిద్ధపడుతున్న మనం ఎదుర్కొంటాము. వారు చదివినట్లుగా, లేదా కనీసం వారి పరిస్థితిని పౌలు దృష్టించినట్లుగా మనం అదే దృష్టితో వాటిని చదవాలని కోరుతున్నాం.

1వ భాగంలో, సంఘంలో ప్రముఖమైన సమస్య ఏమైయుండెనో తెలుసు కొనుటకు మనం సాధారణ చారిత్రాత్మక విశ్లేషణను చేసాము. 2వ భాగంలో, ఆ సమస్యను పరిష్కరించటానికి అతడేం చెప్పాడో అనే తాత్కాలిక ఆలోచనను మనం సంపాదించాము. అతిశయం అనే సాంకేతిక పదాన్ని పౌలు వృద్ధిపరచియుండగా, అతని సంగతులను మరింత శక్తివంతమైనవిగా-మరింత వ్యక్తిగతమైనవిగా అతడెలా చేసాడో మనం పరిశోధించాము. ఆ అభ్యాసంలో, మనం కొంతమట్టుకు "గ్రంథకర్త శైలి"తో బాగా పరిచయం చేయబడ్డాము.

1వ కొరింథీ పత్రికలో ఉన్న పౌలు యొక్క ముఖ్యమైన ఆలోచనలను మనం గ్రహించునట్లుగా ఈ పాఠం సహాయపడుతుంది. పలువిషయాల పట్ల అతడు స్పందించినప్పటికినీ, అతడు ఈ పత్రిక వ్రాయటానికి సంఘంలో ఉన్న విభజనయే ముఖ్య కారణం. భూమి మీద దేవుని సంఘమైన దేవుని ఆలయం విభజింపబడనేరదు (ఎఫెసీ. 4:3-6). పత్రికలను గూర్చి మనం ఇప్పటికే ఏం నిశ్చయించుకున్నామో దానిలోకి ఇతర అంశాలు ఎలా సరిపడతాయో మనం అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం.

## పాఠం

2వ భాగం, రెండవ పాఠంలోని ఒకటవ పేరాగ్రాఫ్‌లో చెప్పబడినట్లుగా, 1వ కొరింథీ పత్రికలో ఒకటవ అధ్యాయం నుండి నాలుగవ అధ్యాయం వరకు ఒక ముఖ్యమైన ఆలోచన ఉంది. అయినను, ఇదే అంశములోని వివిధ కోణాలు ఐదు మరియు ఆరు అధ్యాయాలలో కూడా కనబడవచ్చు. మన చారిత్రాత్మక విశ్లేషణ ఫలితంగా, సంఘం కొంత మంది ప్రముఖులైన వ్యక్తుల చుట్టూ విభజింపబడుతుందని మనం అర్థం చేసుకున్నాం. కొంత మంది సభ్యుల **అతిశయం**లో విభజనకు కారణం వేళ్ళూనుకొంది. మనుష్యుల జ్ఞానాన్ని ఆధారం చేసుకున్న అంశాలను గూర్చి మరియు మనుష్యుల జ్ఞానాన్ని బట్టి కొలవబడిన అంశాలను గూర్చి వారు అతిశయించుచుండిరి.

మన సాహిత్యపరమైన విశ్లేషణలో, సంఘానికి పౌలు చెప్పిన దానిని మనం ఎరిగియున్నాము; "సహోదరులారా, మీరు మమ్మును చూచి, లేఖనములయందు వ్రాసియున్న సంగతులను అతిక్రమింపకూడదని నేర్చుకొని, మీరొకని పక్షమున మరియొకని మీద ఉప్పొంగకుండునట్లు, ఈ మాటలు మీ నిమిత్తమై నా మీదను అపొల్లో మీదను పెట్టుకొని సాదృశ్యరూపముగా చెప్పియున్నాను" (1 కొరింథీ. 4:6). మొదటి నాలుగు అధ్యాయాలలో ఉన్న వర్తమానం విశ్వాసి కొరకైన దేవుని జ్ఞానమందున్న శక్తిని గూర్చినదైయున్నది. మనుష్యుల జ్ఞానమును బట్టి, జ్ఞానులలో జ్ఞానులైనవారు దేవుణ్ని తెలుసుకోలేదు. పౌలు దేవుని రహస్య జ్ఞానాన్ని తెలుసు కున్నవాడు, ఎందుకంటే పరిశుద్ధాత్మ ద్వారా అతడు యేసుక్రీస్తు నడిపింపును బట్టి దేవుని జ్ఞానాన్ని తెలుసుకున్నాడు (1 కొరింథీ. 2:7, 11, 12). అతడు ఈ పరిస్థితికి చెప్పినదే యిర్మీయా మాటల్లో నిర్వచించబడింది, "అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను" (1 కొరింథీ. 1:31).

ఐదు మరియు ఆరు అధ్యాయాల చారిత్రాత్మక విశ్లేషణ, సంఘంలో ఉన్న లైంగిక జారత్వాన్ని గూర్చిన సమస్యను బయలుపరుస్తుంది. ఒక సందర్భమయితే సాధారణంగా ఎవరూ జరిగించని స్వభావమై యుండెను -దానిని బట్టి వారు ఉప్పొంగు చున్నారు (1 కొరింథీ. 5:1, 2). వాస్తవానికి, కొరింథీ సంఘానికి వ్రాయబడిన ఒక పత్రిక బైబిల్లో నమోదు చేయబడలేదనే సంగతిని మనం తెలుసుకున్నాం (1 కొరింథీ. 5:9). ఇది సంఘంలో దుర్నీతి పరులైన ప్రజల సహవాసమును గూర్చినది. సభ్యులలో అధికులు అన్యులైనందున, ఒక సాధారణ కారణముతో అలా జరిగి ఉంటుందని మనమెదురు చూడవచ్చును (1 కొరింథీ. 6:9, 10; 2 కొరింథీ. 12:21).

సాహిత్యపరమైన విశ్లేషణ: దండాన్వయములో (టీక, తాత్పర్యం) పై పరిస్థితికి పౌలేమి చెప్పాడు; "లైంగిక జారత్వము అనేది భౌతిక శరీరానికి వ్యతిరేకంగా జరిగించే ఒక పాపమైయున్నది ఎందుకంటే ఒక క్రైస్తవుని శరీరం ప్రభువునకు సంబంధించినదై యున్నది" (1 కొరింథీ. 6:12-20). క్రైస్తవుని ఆత్మ నివసించు శరీరంలోనే దేవుని పరిశుద్ధాత్మ నివసించును. ప్రతిఫలంగా, సంఘంలోని ఈ సభ్యుడు తప్పకుండా అపవాదికి అప్పగించబడాలి, " ఏమనగా, ప్రభువైన యేసు దినమందు వాని ఆత్మ రక్షింపబడునట్లు శరీరేచ్ఛలు నశించుటకై మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున మీరును, నా ఆత్మయు మన ప్రభువైన యేసుక్రీస్తు బలముతో కూడి వచ్చినప్పుడు, అట్టి వానిని సాతానునకు అప్పగింపవలెను" (1 కొరింథీ. 5:5). ఇది అతని వ్యక్తిగత రక్షణ కోసమై యున్నది; అయినను, అతడు సంఘ సహవాసము నుండి తొలగించబడటమనేది సంఘ రక్షణ కొరకే. పౌలు ఇలా వివరించాడు, "మీరు అతిశయపడుట మంచిది కాదు. పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియ జేయునని మీరెరుగరా?" (1 కొరింథీ. 5:6). ఇది వారికి తెలుసు ఎందుకంటే ఆ దినాలలో వారు "పాత్రలో మిగిలిపోయిన వాటి నుండి" (పులిసినవి) వండేవారు. పౌలు చివరిగా చెప్పిన మాట; "ఇప్పుడైతే, సహోదరుడనబడిన వాడెవడైనను జారుడుగాని లోభిగాని విగ్రహారాధకుడుగాని తిట్టు బోతుగాని త్రాగుబోతుగాని దోచుకొను వాడుగాని అయి యున్నయెడల, అట్టివానితో సాంగత్యము చేయకూడదు భుజింపను కూడదని మీకు వ్రాయుచున్నాను" (1 కొరింథీ. 5:11). ఈ పరిస్థితి లేక ఇలాంటి సమానమైన పరిస్థితి 2వ కొరింథీ పత్రిక యొక్క మొదటి ప్రధాన భాగంలో నాటకమునకు వేదికను సిద్ధం చేసియుండవచ్చు.

మరొక చారిత్రాత్మక వాస్తవం: సంఘసభ్యులు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటున్నారు. మనకు తెలియని కొన్ని సంగతులు కొరింథీ సంఘసభ్యులకు తెలిసియుండవచ్చు, అయితే వాటిని మనం పరిశోధన చేయునట్లు ఈ సమస్యకు పౌలు ఏం చెప్పాడో అది కారణం కావచ్చు. ఒక పత్రికను చదవటానికి ఉన్న ఒక సూత్రం ఏమిటంటే గ్రహీతలకు ఏమి తెలుసో మనం వాటిని తప్పక తెలుసుకోవడమే. పరిశుద్ధులు లోకానికి మరియు దేవదూతలకు తీర్పు తీరుస్తారని పౌలు సంఘానికి బోధించడం చాలా స్పష్టంగా కనబడుతుంది. వారి ఫిర్యాదు (lawsuit) సమస్యకు అతడిచ్చిన జవాబు ఆరు అలంకారిక ప్రశ్నల ద్వారా వారితో సంభాషించింది (1 కొరింథీ. 6:2-9). వారు న్యాయసభకు రాకముందే "వారెందుకని పూర్తిగా ఓడిపోతున్నారో" తమకు తామే తెలుసుకోవాలని అతడు ఎదురుచూచాడు (1 కొరింథీ. 6:1-8). మనుష్య జ్ఞానాన్ని గూర్చి అతిశయించుట వలన సంఘ సహవాసము భయ పెట్టబడింది. దేవుని నిత్యరాజ్యంలో సహోదర సహోదరీలుగా ఆత్మీయత లేని గ్రహింపులో తమ్మును తాము చూసుకోవడమనేది ఒకరి పట్ల ఒకరు లోకంలో ఉన్న ప్రజల వలె ప్రవర్తించునట్లు నడిపించింది. పౌలు హెచ్చరిక:

> *నేను మీ యొద్దకు రానని అనుకొని కొందరుప్పొంగుచున్నారు. ప్రభువు చిత్తమైతే త్వరలోనే మీ యొద్దకు వచ్చి, ఉప్పొంగుచున్న వారి మాటలను కాదు వారి శక్తినే తెలిసికొందును. దేవుని రాజ్యము మాటలతో కాదు శక్తితోనే యున్నది. మీరేది కోరు చున్నారు? బెత్తముతో నేను మీ యొద్దకు రావలెనా? ప్రేమతోను సాత్వికమైన మనస్సుతోను రావలెనా? 1 కొరింథీ. 4:18-21.*

దైవభయం లేని సభ్యులందరినీ క్రమ శిక్షణలో పెట్టటానికి సంఘం వైఫల్యం చెందడమనేది, వారి విభజనకు ఒక తోడ్పడే మూలకమయ్యింది. పౌలు వారిని ఆత్మీయ ప్రజలని పిలువలేదు. పౌలు 2వ కొరింథీ పత్రికను వ్రాయటానికి ముందు సంఘంలో ఉన్న పాపులను క్రమశిక్షణలో పెట్టటానికి సంఘం ఏ చర్యా తీసు కొని యుండకపోతే, మొదటి ఏడు అధ్యాయాలలో ఇదే చర్చించదగ్గ అంశమైయుండేది.

1వ కొరింథీ పత్రికలోని మిగిలిన భాగం పలు రకాల అంశాల కోసం వ్రాయ బడింది: వివాహమును గూర్చి ఎవరో ఒక ప్రశ్న అడిగారు (7వ అధ్యా॥). ఆ తర్వాత విగ్రహాలకు అర్పింపబడిన ఆహారాన్ని తినే అంశాన్ని అతడు ప్రస్తావించాడు (8 మరియు 10 అధ్యా॥). పదిహేనో అధ్యాయంలో మృతుల పునరుత్థానాన్ని గూర్చిన సిద్ధాంతపర సమస్య తప్ప అతడు చాలా మట్టుకు నైతిక సమస్యలను గూర్చి వ్యవహరించి ప్రస్తావించాడు. అయితే ఏడో అధ్యాయంలో తప్ప, ఈ వ్యక్తిగత అంశాలలో ఒక్కొక్క దానిని మనం చదువుటలో మన తరపున కొంత చారిత్రాత్మక విశ్లేషణ అవసరమవు తుంది.

వివాహమనేది సంఘంలో సమస్యగా ఉండెనని చెప్పటానికి ఏ సూచనా లేదు. దేవుడు మానవుడ్ని కొన్ని నిర్దిష్టమైన స్వాభావిక అవసరతలతో సృష్టించాడు -అయితే లైంగికవాంచ అనేది వాటిలో ఒకటి అని పౌలు అర్థం చేసుకున్నాడు (1 కొరింథీ. 7:1-5). అలాగే ఆహారం కొరకు ప్రజలు ఒక స్వాభావిక అవసరతను కలిగియుండెనని కూడా అతనికి తెలుసు (1 కొరింథీ. 6:13; 11:34). ప్రతి వ్యక్తిలోని అంతరంగ మరియు బాహ్య పురుషుని యొక్క స్వాభావిక అవసరతలను గూర్చి దేవుడు మరియు యేసు అర్థం చేసుకున్నారు (మత్తయి 6:25-27). ఆహారము మరియు నివాసము లేకుండా ప్రజలు ఎక్కువ కాలం జీవించలేరు. అవి మన బాహ్య పురుషుని భద్రత కొరకైన అవసరతను తీరుస్తాయి. అలాగే, మన అంతరంగ పురుషుని భద్రత కొరకైన అవసరత కూడా అంతే అవసరం.

మనం అంత్యదినాలలో జీవిస్తున్నామనే వాస్తవానికి అతడు వారిని పిలువడాన్ని బట్టి వివాహాన్ని గూర్చిన ప్రశ్నకు అతడు జవాబిచ్చాడు. ఈ లోక నటన గతించుచున్నది (1 కొరింథీ. 7:29-31; 10:11). ప్రతి రోజు చివరి రోజై యుండవచ్చు గనుక, మానవుని బాహ్య కోణాన్ని గూర్చి అతిశయపడటం నుండి మానవాళిని రక్షించటానికి పూర్తి సమయం ఎందుకివ్వకూడదు (1 కొరింథీ. 7:32-35; 2 కొరింథీ. 4:16)? లైంగిక సంబంధాల కొరకైన ఒక స్త్రీ యొక్క స్వాభావిక అవసరత వలన లేదా ఒక పురుషుని యొక్క స్వాభావిక అవసరత వలన కలిగే శక్తి వేరొక దాని కోసం త్రిప్పబడగలదు, మరియు మళ్లింపబడగలదు. అప్పుడు అది ఇతర యోగ్యకరమైన ఉద్దేశాల కోసం ఉపయోగించబడగలదు. ఇది అతని స్వంత ఆలోచన అని అతడు చెప్పాడు (1 కొరింథీ. 7:6, 7, 40). అది యేసు కోసం పని చేసిందని మరియు అది తన కోసం కూడా పని చేసిందని పౌలుకు తెలుసు. భాగస్వామి లేనప్పుడు ఒక వ్యక్తి స్వాభావిక లైంగిక కోరిక పట్ల ఉన్న తన ఇష్టాన్ని ఆ వ్యక్తి మనస్సు తప్పక నియంత్రించాలి. లేదంటే, వారు వివాహం చేసుకోవాలి -కాని ప్రభువునందు మాత్రమే (1 కొరింథీ. 7:9, 37, 39).

"విగ్రహములకు బలిగా అర్పించినవాటి విషయము: -మనమందరము జ్ఞానము గలవారమని యెరుగుదుము. జ్ఞానము ఉప్పొంగజేయును గాని ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును" (1 కొరింథీ. 8:1). ఈ వాక్యం "క్రైస్తవ స్వాతంత్ర్యము" అనే అంశాన్ని పరిచయం చేస్తుంది. పౌలు వర్తమానం యొక్క సారాంశ నిర్మాణం ఎనిమిది, తొమ్మిది మరియు పదవ అధ్యాయాలలో కనబడుతుంది. 1 కొరింథీ. 6:2లో అతడు లైంగిక అనైతికతను గూర్చి చెప్పుచుండగా ఈ అంశాన్ని ముందుగానే చెప్పాడు. అతడు అదే వాక్యాన్ని తిరిగి మరలా ఈ భాగంలో చెప్పాడు కాని వ్యత్యాసమైన ముగింపుతో చెప్పాడు:

> *అన్ని విషయములయందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు చేయదగినవి కావు. అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు క్షేమాభివృద్ధి కలుగ జేయవు. ఎవడును తన కొరకే కాదు, ఎదుటి వాని కొరకు మేలు చేయ చూచుకొన వలెను. 1 కొరింథీ. 10:23, 24.*

"అన్నింటియందు నాకు స్వాతంత్ర్యము కలదు" అంటే పౌలు భావమేంటో గ్రహించు నిమిత్తం గ్రహీతలకేమి తెలుసో మనం తప్పక తెలుసుకోవాల్సిన మరొక సందర్భం ఇక్కడ ఉంది. ఒక వ్యక్తి గనుక జీవ నియమము మరియు మోషే ధర్మశాస్త్రము మధ్యనున్న తేడాను గూర్చిన అవగాహన స్పష్టంగా కలిగియుండకపోతే, అతడు లేక ఆమె పౌలు చేత కొరింథీయులకు ఏమి బోధింపబడిందో తెలుసుకోలేరు (2 కొరింథీ. 3:1-4:6). వారు జీవ నియమాన్ని అర్థం చేసుకున్నారని అతడు భావించాడు. కాబట్టి, అతడు తన స్వేచ్ఛ ప్రకటనను (freedom declaration) వివరించలేదు.

గ్రహీతలకేమి తెలుసో ఒక పత్రికను చదివే పాఠకులకు తెలియకపోతే అలాంటి సందర్భాలలో, వారు ఇతర లేఖనాల అధ్యయనాన్ని బట్టి ఈ అంశాన్ని తప్పక పరిశోధించాలి. రోమా పత్రిక అని పేరుపెట్టబడిన పుస్తకములో, ఈ పాఠము యొక్క గ్రంథకర్త ఈ విషయం చెప్పాడు; దయచేసి 3వ భాగం, ఎనిమిదవ పాఠం "జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమము" చూడండి. కొరింథీయులకు వ్రాయబడిన పత్రికల పాఠంలో ఉన్న ఈ వరుస పాఠాలలోని లోతైన అభ్యాసం కోసం సిద్ధపడునట్లు మనం ఆలోచన వెంబడి ఆలోచనలోకి వెళ్తున్నాం. పత్రిక అందిన చోట ఏం జరుగుతుందో అనే తాత్కాలికమైన దృష్టిని మనం పొందాక మనం సారాంశము యొక్క అర్థాన్ని గ్రహించడానికి చదువుతాము.

"విగ్రహములకు బలిగా అర్పించిన వాటి విషయము" అని పౌలు చెప్పటాన్ని బట్టి ఇది సంఘంలో జరుగుతుందని అర్థం కాదు, కాని అలా జరగటానికి అవకాశాలు ఉన్నాయి. పౌలు స్వాతంత్ర్యము అనే అంశంపై వ్రాయటానికి అతడు ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నాడు. భౌతిక పరిస్థితిలో కాక, ప్రతి క్రైస్తవుడు తన "ఆత్మ" కొరకైన ఖచ్చితమైన స్వాతంత్ర్యమును ఆనందిస్తాడు (1 కొరింథీ. 7:22, 23). అయినను, బలహీన సభ్యుని మనస్సాక్షి కష్టపడుచున్న చోట మన స్వాతంత్ర్యము ముగుస్తుంది. ఈ చర్చలో పౌలు మనల్ని సంఘ సహవాసంలోకి వెనక్కి తీసుకెళుతున్నాడు; "ఈలాగు సహోదరులకు విరోధముగా పాపము చేయుటవలనను, వారి బలహీనమైన మనస్సాక్షిని నొప్పించుట వలనను, మీరు క్రీస్తునకు విరోధముగా పాపము చేయువారగుచున్నారు" (1 కొరింథీ. 8:12). మన ముగింపు ఏమిటంటే మనం ఎప్పుడైతే పాపం చేస్తామో అప్పుడు మన స్వాతంత్ర్యము ముగుస్తుంది.

మరల ఈ అధ్యాయాన్ని సంపూర్తిగా అర్థం చేసుకోవడానికి మానవుని మనస్సాక్షిని గూర్చి గ్రహీతలకు ఏం బోధించబడిందో మనం తెలుసుకోవాల్సిన అవసరత ఉంది. ప్రతీ వ్యక్తికి ఒక మనస్సాక్షి ఉంది, కాని అది తమ మనస్సుతో పాటు పరిపక్వత చెందిన తర్వాత దానిని పనిచేయునట్లు చేసింది ఏమిటి లేక అది ఎలా పని చేస్తుంది అనే విషయాలు చాలా మందికి తెలియవు. ఈ వివరాలను గూర్చి పౌలు కొరింథీయులకు బోధించాడని మనకు తెలుసు ఎందుకంటే అతడు తరచూ వివరించకుండానే మనస్సాక్షి అనే పదాన్ని ప్రస్తావించాడు.

పదవ అధ్యాయంలో, 23వ వచనం నుండి -పౌలు "విగ్రహాలకు అర్పింపబడిన ఆహారము"ను గూర్చి మరలా వెనక్కి వెళ్లుచున్నాడు. సంఘము వెలుపలి విగ్రహారాధన సమాజముతో ఉన్న క్రైస్తవ సంబంధానికి సందర్భం బదిలీ అయ్యింది; అయినను, అతడు ఇంకా దీనిని స్వాతంత్ర్యానికి మరియు మన వ్యక్తిగత మనస్సాక్షికి సంబంధించి నట్లు చూపిస్తున్నాడు. అవిశ్వాసులతో సహవాస విందును కలిగియుండటానికి క్రైస్తవులు స్వేచ్ఛ కలిగియున్నారు. ఒక విగ్రహానికి అర్పించబడిన ఆహారం తినడాన్ని గూర్చిన మన మంచి చెడుల జాబితాను ప్రక్కన (బ్రాకెట్‌లో) పెడతాము. ఒకవేళ మనల్ని విందుకు పిలిచిన వ్యక్తి గనుక ఆహారం విగ్రహానికి అర్పింపబడిందని తెలియజేస్తే, మనం తినము. బల్యార్పణ వట్టిదే, విగ్రహం వట్టిదే కాని అన్యులు బహు దేవతారాధన దెయ్యాలకే

చేస్తున్నారు గాని దేవునికి కాదు (1 కొరింథీ. 10:14-22). మనం ప్రక్కన పెట్టిన జాబితాను తిరిగి (బ్రాకెట్ తీసివేసి) మరలా మన ముందు ఉంచుకుంటాం, అంటే మన మంచి చెడుల జాబితాను మరలా పనిచేసేదిగా చేస్తాం. మానవాళిని సృజించిన దేవుడ్ని మనం ఆరాధిస్తుండగా అదే దేవుడ్ని వారు ఆరాధిస్తున్నారని ఆలోచించునట్లు అతడ్ని లేక ఆమెను నడిపించకుండా జాగ్రత్తపడి ఆ వ్యక్తి యొక్క మనస్సాక్షిని భంగపరచము.

1 కొరింథీ. 9:1-14లో పౌలు మండించిన పదిహేడు అలంకారిక ప్రశ్నలలో "నేను స్వతంత్రుడను కానా?" అనేది మొదటి ప్రశ్న. కొరింథీయులకు అప్పటికే ఏమి తెలుసో మనకు తెలియదు, ఈ నింద (tirade) అసాధారణ మైనదని మనం తలంచవచ్చు. పౌలు, అతని జతపనివారు ఒక సంవత్సరంన్నర పాటు సంఘానికి సువార్తను బోధించిన కాలంలో వారు పౌలుకుగాని అతని జతపని వారికిగాని సహాయ పడలేదని సంఘానికి తెలుసు. ఇది మనకు తెలుసు ఎందుకంటే ప్రతి బైబిలు విద్యార్థి తప్పక చేయవలసిన వివరణాత్మక పనిని మనం చేసాము (2 కొరింథీ.11:7-9). తన మీద తీర్పు తీర్చడానికి ఉన్న వారి నిమిత్తం ఈ సంగతి చెప్పిన తర్వాత, పౌలు ఇలా అన్నాడు, "నేను అందరి విషయము స్వతంత్రుడనై యున్నను ఎక్కువ మందిని సంపాదించికొనుటకై అందరికిని నన్ను నేను దాసునిగా చేసికొంటిని" (1 కొరింథీ. 9:19).

అతడు దేవుని నియమాన్ని ఎన్నడూ ప్రక్కన (బ్రాకెట్‌లో) పెట్టలేదనేది తప్ప అతడు ప్రజలందరికి అన్ని సంగతులుగా మారెను. దీని అర్థమేమిటంటే అతడు నియమాన్ని అతిక్రమించిన వారితో సహవాసాన్ని ఊహించినప్పుడు అతడు ఎన్నడూ దేవుని నియమాన్ని ప్రక్కన పెట్టలేదు. అతడు ఎల్లప్పుడూ క్రీస్తు నియమం క్రింద ఉండెను (1 కొరింథీ. 9:21). క్రీస్తు నందు మనం జీవ నియమాన్ని కనుగొనగలము (యోహాను 1:4). పౌలు ఆత్మ (self) గాని లేదా అంతరంగ పురుషుడు గాని క్రీస్తు వలె వృద్ధి చెందడానికి స్వాతంత్ర్యం ఉంది, కాని అతడు ఇక్కడున్న వాక్యం ప్రకారం చేయకపోతే అతడు ఈ స్వాతంత్ర్యాన్ని పోగొట్టుకోగలడు, "గాలిని కొట్టినట్టు నేను పోట్లాడుట లేదు గాని ఒకవేళ ఇతరులకు ప్రకటించిన తరువాత నేను భ్రష్టుడనై పోదునేమో అని నా శరీరమును నలగగొట్టి, దానిని లోపరచుకొనుచున్నాను" (1 కొరింథీ. 9:27).

"ప్రతి పురుషునికి శిరస్సు క్రీస్తనియు, స్త్రీకి శిరస్సు పురుషుడనియు, క్రీస్తునకు శిరస్సు దేవుడనియు మీరు తెలిసికొనవలెనని కోరుచున్నాను" (1 కొరింథీ. 11:3). పౌలు ఇది వ్రాసిన దగ్గరనుండి, ఈ దైవ ప్రేరితమైన మాటల్లో చిన్న చిన్న తప్పులు ఏవైనా ఉన్నాయోమోనని ప్రజలు మనుష్య జ్ఞానంతో వెదుకుతున్నారు. మన కాలంలో ఉన్న వారు ఈ విషయంపై మనుష్య జ్ఞానమంతటిని కుమ్మరించారు. "ఈ లేఖనం ఏం చెప్తుందో అది దాని భావం కాదు" అనే ముగింపుకు చాలామంది వచ్చినట్లు కన్పిస్తుంది. వారు ఇలాంటి ముగింపుకు వచ్చినప్పుడు బైబిలు ఏం చెప్తుందో ప్రజలకు బోధించే అవకాశం అంతగా ఉండదు. గనుక 1 కొరింథీ. 11:2-16లో దేవుడు ప్రకటించిన దానిలో ఆయన భావమేమైయున్నదో పౌలుని చెప్పనిద్దాం. ఆ తర్వాత ఈ విషయంపై ఒక పాఠాన్ని చూద్దాం.

1 కొరింథీ. 11:17-33లో మనం చేసిన చారిత్రాత్మక విశ్లేషణలో మనం ఏం నేర్చుకున్నామంటే ప్రభురాత్రి భోజనాన్ని తీసుకోవడానికి సంఘమంతయు చేరి వచ్చిందని. బహుశ, వారు ఈ కూడికను వారంలో మొదటి రోజు కలిగియుండి యుంటారు. త్రోయ సంఘములో పౌలు జరిగించిన దానిని అతడు తప్పకుండా కొరింథీ సంఘానికి బోధించియుంటాడు (అపో. కార్య. 20:7). గనుక ప్రభురాత్రి భోజనము యొక్క వేదాంతము సంఘానికి తెలుసు మరియు వారు దానిని జరిగించారు. వారి నైతికతలు విచారకరమైనవి (deplorable) అని పౌలు అన్నాడు. వారి కూడికలు మంచి కంటె నష్టాన్ని ఎక్కువ కలిగించాయి. "మీలో కక్షలు కలవని వినుచున్నాను" (1 కొరింథీ. 11:17) అని పౌలు వ్యాఖ్యానించాడు. వారి విభజన (కక్షలు) ఇతర సమస్యలకు దారి తీసిందని అతడు తలంచియుండవచ్చు. దైవ సూత్రాలపై వేదాంతము, నైతికత మరియు సాధకము కలిసి పనిచేయడం వారికవసరం. అతని చివరి ప్రకటన ఏమిటంటే, "నేను వచ్చినప్పుడు మిగిలిన సంగతులను క్రమపరతును" (1 కొరింథీ. 11:34).

"మరియు సహోదరులారా, ఆత్మ సంబంధమైన వరములను గూర్చి మీకు తెలియకుండుట నా కిష్టము లేదు. మీరు అన్యజనులైయున్నప్పుడు మూగ విగ్రహములను ఆరాధించుటకు ఎటుపడిన అటు నడిపింపబడితిరని మీకు తెలియును" (1 కొరింథీ. 12:1, 2). ఇది 12, 13 మరియు 14 అధ్యాయాలలోని సారాంశాన్ని పరిచయం చేసింది. సంఘంలో ఉన్న విభజనను పరిష్కరించటానికి ఈ సారాంశం ద్వారం తెరుస్తుంది. సంఘసభ్యులు లోక సంస్కృతిలో నుండి బయటికి పిలువబడిన వారు; "ఒక్క ఆత్మను పానము చేసినవారమైతిమి" (1 కొరింథీ. 12:13). ఒక భౌతిక శరీర అవయవములవలె సంఘము ఒకరితో ఒకరు కలిసి ముందుకు సాగుతుంటారు (1 కొరింథీ. 12:12-27). పరిశుద్ధాత్ముని వలన కలిగిన ప్రత్యేక వరాలతో అలంకరించబడిన మనుష్యులచేత కొరింథీ సంఘము నడిపించబడింది (1 కొరింథీ. 12:27-31). పౌలు కొరింథీయులకు ఏమి బోధించాడో దానిని పైన చెప్పబడిన సంగతి వివరిస్తుంది; అయినను, ఈ సంఘమెలా ఉండాలో చెప్పుటకు అతడు పదమూడవ అధ్యాయంలో వివరించిన ప్రేమను వారు ఒకరిపట్ల ఒకరు కలిగి యుండవలసిన అవసరం ఉంది.

1 కొరింథీ. 12:1-11లో, సంఘసభ్యులు క్రీస్తులోనికి మారిన కొంత సమయం తర్వాత వారిలో కొంత మంది తొమ్మిది అసాధారణమైన ప్రత్యేక వరాలను పొందారని పౌలు గుర్తించాడు. అదే సమయంలో అతడు జాగ్రత్తగా వారిలో ప్రతి ఒక్కరి వరాలను వారి మూలమైన పరిశుద్ధాత్మకు

అనుసంధానం చేసాడు. ఆ తర్వాత, అతడు దీనినంతటిని క్రీస్తు శరీరములోకి చక్కగా అమర్చుచున్నాడు (1 కొరింథీ. 12:12-26). దానిని తేలికగా అర్థం చేసుకోవడానికి అతడు మానవ శరీరాన్ని ఒక మాదిరిగా దేవుని సంఘాన్ని అర్థం చేసుకొనునట్లు ఉపయోగించాడు. "అయితే దేవుడు అవయవ ములలో ప్రతి దానిని తన చిత్త ప్రకారము శరీరములో నుంచెను" (1 కొరింథీ. 12:18). ఇది మానవ శరీరానికి అన్వయించబడినది అయితే పౌలు దీనిని మొదటి శతాబ్దములో సంఘానికి అన్వయించాడు. క్రొత్త నిబంధన లేని సమయంలో వారు సంఘాన్ని నిర్వహించుటకు, దేవుడు కోరినట్లుగా ఆత్మీయ వరాలు మనుష్యులకు ఇవ్వబడ్డాయి. మన శరీర అవయవాలను మనం ఉపయోగిస్తున్నట్లుగా వారు ఆ వరాలను తప్పక ఉపయోగించాలని దేవుడు కోరాడు.

ఇరువది ఐదవ వచనంలో, పౌలు భౌతిక శరీర అవయవాల నుండి సంఘసభ్యుల దగ్గరికి మారి, "అయితే శరీరములో వివాదము లేక, అవయవములు ఒకదానినొకటి యేకముగా పరామర్శించులాగున శరీరమును అమర్చియున్నాడు..." "ప్రస్తుతమును గూర్చిన" విషయాలు సంభవింపదగినవిగా కనిపించినప్పటికి, వారి విభజన సమస్యను పరిష్కరించునట్లు సహాయం చేయడానికి అతడు అవి పనిచేయునట్లు చేస్తున్నాడు. ఈ వచనము మరియు క్రింద నున్న వచనము పదమూడవ అధ్యాయంలోని సారాంశాన్ని ఎలా పరిచయం చేసాయో గమనించు: "కాగా ఒక అవయవము శ్రమపడు నప్పుడు అవయవములన్నియు దానితో కూడ శ్రమపడును; ఒక అవయవము ఘనత పొందునప్పుడు అవయవములన్నియు దానితో కూడ సంతోషించును." అన్ని విభజనల సమస్యలకు **ప్రేమ ఒక్కటే చివరి పరిష్కారం.** కాని అతడు ప్రేమ అధ్యాయంలోకి వెళ్లక మునుపు వీరిలో కొంత మంది ప్రజలు ప్రత్యేక వరాలతో ప్రతి ఇతర సభ్యునితో పాటు శరీరములో ఎలా పనిచేస్తున్నారో తెలియజేస్తున్నాడు (1 కొరింథీ. 12:27-30). "అవన్నియు ఒక్క అవయవమైతే శరీరమెక్కడ?" (1 కొరింథీ. 12:19) అని అతడు తన ప్రసిద్ధి చెందిన అలంకారిక ప్రశ్నలలో మరొక ప్రశ్నను ఉపయోగించాడు.

"ఇదియు గాక సర్వోత్తమమైన మార్గమును మీకు చూపుచున్నాను. మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాటలాడినను, ప్రేమలేనివాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునై యుందును" (1 కొరింథీ. 12:31; 13:1). అయినప్పటికినీ, చాలా ప్రశస్తమైన మార్గం ప్రేమ ఎందుకంటే, "దేవుడు ప్రేమాస్వరూపి" మరియు మానవుని ఆత్మ దేవుని పోలికలో సృజించ బడింది. ఇది పదమూడవ అధ్యాయంలో సాధించబడింది.

సంఘములో విభజనకు ఉన్న ఒక కారణం పద్నాలుగవ అధ్యాయంలో వివరించ బడింది. మన చారిత్రాత్మక విశ్లేషణలో పౌలు మనకు సహాయం చేస్తాడు: "సహోదరు లారా, మీరు బుద్ధివిషయమై పసిపిల్లలు కాక దుష్టత్వము విషయమై శిశువులుగా ఉండుడి; బుద్ధి విషయమై పెద్దవారలై యుండుడి" (1 కొరింథీ. 14:20). అన్యభాష లలో మాట్లాడే వరాన్ని కలిగియున్న సభ్యులు చాలా కలవరాన్ని సృష్టించి అవమానంతో ఉన్నట్లుగా కనిపించారు. పౌలు వారి పరిస్థితికి ఏమి చెప్పాడంటే:

> *ఎవడైనను తాను ప్రవక్తననియైనను ఆత్మసంబంధిననియైనను తలంచుకొనిన యెడల, నేను మీకు వ్రాయుచున్నవి ప్రభువుయొక్క ఆజ్ఞలని అతడు దృఢముగా తెలిసికొన వలెను. ఎవడైనను తెలియనివాడైతే తెలియనివాడుగానే యుండనిమ్ము.*
>
> *కాబట్టి నా సహోదరులారా, ప్రవచించుట ఆసక్తితో అపేక్షించుడి, భాషలతో మాట లాడుట ఆటంకపరచకుడి గాని, సమస్తమును మర్యాదగాను క్రమముగాను జరుగని య్యుడి.*
>
> *1 కొరింథీ. 14:37-40.*

"మరియు సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియ పరచుచున్నాను మీరు దానిని అంగీకరించితిరి; దానియందే నిలిచి యున్నారు" (1 కొరింథీ. 15:1, 2). 1 కొరింథీ. 15:1-11లో ఉన్న పౌలు సారాంశ ప్రకటన కొరకైన కారణము ఈ పత్రికను సంక్షిప్తపరచి ముగించడాని కంటే ఎక్కువగా చాలా మార్గాలలో పనిచేయటానికి సిద్ధపర్చబడింది. "క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడని ప్రకటింపబడుచుండగా మీలో కొందరు -మృతుల పునరుత్థానము లేదని యెట్లు చెప్పుచున్నారు?" (1 కొరింథీ. 15:12) అనే అతని అలంకారిక ప్రశ్నకు సంబంధించి "వారేమి అంగీకరించారో మరియు దేనియందు నిలుచున్నారో" అనే దానిని గూర్చి సంఘము ఆలోచించాల్సిన అవసరమున్నది. అతడు ముందు చెప్పిన తన ప్రకటనలో వారికిలా జ్ఞాపకం చేసాడు "నేను ఏ ఉపదేశ రూపముగా సువార్త మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొనియున్న యెడల." యేసు తన భౌతిక మరణము నుండి తిరిగి లేచాడని అతడు ప్రకటించాడు. చివరిగా, "అలాగుననే మేము ప్రకటించుచున్నాము, ఆలాగుననే మీరును విశ్వసించితిరి" అని అతడు సంఘానికి గుర్తు చేసాడు.

ఇతర "ప్రస్తుతమును గూర్చిన" విషయాలనుండి ఈ విషయం భిన్నమైనది. అవి ఆత్మీయ ఎదుగుదలకు సంబంధించిన విషయాలను గూర్చిన అంశాలైయున్నవి. ఇది అబద్ధ వేదాంతానికి సంబంధించినదైయున్నది. "విశ్వాసము"తో పర్యాయ పదముగా ఉండదగినంత దగ్గర సంబంధంకలది వేదాంతము (యూదా 3వ.). పౌలు తన అలంకారిక ప్రశ్న ద్వారా మృతుల పునరుత్థానమును గూర్చి సంఘము ఆలోచించునట్లు సహాయం చేయడానికి పదిహేనవ అధ్యాయం లోని మిగిలిన భాగాన్ని కేటాయించాడు. కొరింథీయుల కొరకు పౌలు చేసిన సహాయాన్ని బట్టి దేవునికి కృతజ్ఞతలు. మన క్రొత్త ఆత్మీయ శరీరంలో మృతులలో నుండి కలిగే మన పునరుత్థానాన్ని అర్థంచేసుకోవడానికి మరియు ఇవన్నియు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనుటకు ఎలా సంబంధించినవో అర్థం చేసుకోవడానికి పౌలు చేసిన పని మనకు సహాయపడుతుంది. ఇది

దైవిక సాహిత్యంలో ఒక సాంప్రదాయ పుట! ఈ వేదాంతములో ఉన్న విశ్వాసము, నమ్మకస్తులైన క్రైస్తవులను మరణ భయము నుండి విడిపిస్తుంది (హెబ్రీ. 2:14, 15).

"పరిశుద్ధుల కొరకైన చందా విషయమైతే" 1 కొరింథీ. 16: అను "ప్రస్తుతమును గూర్చిన" ఈ ప్రకటనతో పౌలు ఈ పత్రికను ముగించటం ప్రారంభించాడు. మనం ఈ దాతృత్వ కార్యక్రమాన్ని గూర్చి మన తరువాత పాఠంలో మరింతగా విందాము. మరలా, మనం పౌలు యొక్క శైలిని అనుసరిస్తుండగా అతని ముఖ్యమైన ఆలోచనలతో మనం ముందుకు కదులుతాం.

## చర్చ కోసం ప్రశ్నలు

1. 1వ కొరింథీ పత్రికను చదవడానికి మన సిద్ధపాటు సాధ్యమైనంత వరకూ అసలైన గ్రహీతల సిద్ధపాటుకు సమానంగా ఎందుకుండాలి?
2. 1వ కొరింథీ పత్రికలో ఉన్న మొదటి ముఖ్యమైన ఆలోచన ఏమిటి?
3. ఐదు మరియు ఆరు అధ్యాయాలు, ఈ మొదటి ఆలోచన యొక్క ప్రక్రియల కొనసాగింపుగా ఎలా ఉంటాయి?
4. కొరింథీ సంఘంలో లైంగిక జారత్వము అనేది ఎడతెగని సమస్యగా ఉందని మనం ఎందుకు ఆశించవచ్చు?
5. ఒక్కడిగానే జీవించే జీవితాన్ని గూర్చి పౌలు ఎందుకని ఎక్కువ శ్రద్ధ కలిగి యున్నాడు?
6. "క్రైస్తవ స్వాతంత్ర్యము"ను గూర్చి పౌలు ఉపయోగించిన తన బోధల కొరకైన అంశాలను పేర్కొనండి.
7. "బలహీన మనస్సాక్షి" అనే అంశాన్ని "క్రైస్తవ స్వాతంత్ర్యము" అనే అంశంతో పౌలు ఎలా కలిపాడు?
8. మీ మంచి చెడుల జాబితాను "ప్రక్కన" (బాకెట్‌లో) పెట్టడం అంటే అర్థం ఏమిటి?
9. తొమ్మిదవ అధ్యాయంలో అలంకారిక ప్రశ్నలు అనే సాహిత్యపరమైన సాధనాన్ని పౌలు ఎంత మేరకు ఉపయోగించాడు?
10. పౌలు ప్రజలందరికి అన్ని విధాలుగా ఉండుటకు ఇష్టపడ్డాడు, ప్రత్యేకించి మోషే ధర్మశాస్త్రాన్ని విశ్వసించిన యూదులకు అన్ని విధాలుగా ఉండు నిమిత్తం అతడు ఎన్నడూ "ప్రక్కన" పెట్టని ఒక విషయం ఏమిటి?
11. కొరింథీ సంఘం కలిగిన హక్కు ఏమిటి? మరియు వారు ప్రభురాత్రి భోజనము నందు పాలుపంపులు పంచుకోవడంలో ఎక్కడ విఫలమయ్యారు?
12. దేవుని సంఘసభ్యులకున్న విశిష్టమైన మూడు లక్షణాలను పేర్కొనండి.
13. మానవాళి యొక్క అన్ని విభజనల సమస్యలను జయించడానికి ఉన్న " మంచి సర్వోత్తమమైన మార్గం" ఏమిటి?
14. పదిహేనో అధ్యాయంలోని సారాంశము "ప్రస్తుతమును గూర్చిన" అనే సందర్భాల నుండి దాని అన్వయింపులో ఎలా వ్యత్యాసమైనది?